***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202, Fax : 0866-2577203.

E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

**విజయవాడ,**

**తేదీ : 13 జనవరి, 2019.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,

అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

ప్రత్యేకహోదా – విభజన హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం రేపు (జనవరి 30) నిర్వహిస్తున్న అఖిలపక్ష సమావేశానికి మీరు పంపిన ఆహ్వానం అందినది. ధన్యవాదాలు.

అయితే ఈ సమావేశానికి హాజరు కాకూడదని సిపిఐ(యం), సిపిఐ రాష్ట్ర కమిటీలు భావించాయి.

గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రత్యేకహోదా – విభజన హామీలపై వామపక్షాలు ప్రత్యేకహోదా సాధన సమితి, ప్రజా సంఘాలను కలుపుకొని నిరంతర ఆందోళనలు రాష్ట్రంలోనూ, ఢిల్లీ స్థాయిలోనూ కొనసాగిస్తున్నాయి. ప్రత్యేకహోదా కోసం అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి చేయాలని ప్రారంభం నుండే వామపక్షాలు మీకు సూచించినా పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వంలో కొనసాగారు. పైగా అందుకోసం ఆందోళన చేస్తున్న పార్టీలు, సంఘాలను తూలనాడారు. కేసులు పెట్టారు.

ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అఖిలపక్ష సమావేశానికి హాజరు కారాదని నిర్ణయించాము. ప్రత్యేకహోదా, విభజన హామీల సాధనకోసం వామపక్షాలు, ప్రజాసంఘాలు తమ ఆందోళనలు కొనసాగిస్తాయి.

అభివందనములతో...

Ramakrishna

**(కె. రామకృష్ణ)**
రాష్ట్ర కార్యదర్శి
సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి
సిపిఐ(యం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ